## గ మ ని క

మామూలుగా ప్రచురణకు రచనలు ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2'కు పంపవలసి ఉన్నది. పోటీలకు అయితే కవరుమీద పోటీ పేరు స్పష్టంగా వ్రాయాలి.







NO. 1

"వీధిలో అంత గోలగా ఉంటే మీరీ గార్భ్యంలో కూర్చొని అంచక్కా ఆ పుస్తకం ఎలా చదవగలుస్తున్నారండీ?" ఇది జానకి వేసిన ప్రశ్న.

జానకంటే ఎవరో కాదు.

సాక్షాత్తూ నాభార్య.

మూడు ముళ్ళకు బదులు ఆరుముళ్ళు వేసి గట్టిగా బిగించి కట్టేను మంగళసూత్రాన్ని! దీన్నిబట్టే చెప్పచ్చు మాది విడరాని బంధమని.

అవును, నిజమే! వీధిలో ఏదో గోలగా ఉంది. నాభార్య కాగోల సహింపరానిదయింది కాబోలు.

టపీమని పుస్తకాన్ని ముడిచేసి గబుక్కున లేచి ఠంచనుగా నిల్చొని, "వెధవగోలా వీళ్ళూను. వీధిలో గోల పెట్టడమనేది ఓ గొప్ప న్యూసెన్సు. చట్టరీత్యా అది నేరంకూడాను. పోలీసు రిపోర్టు ఇచ్చేమంటావా? చెప్పు! వెంటనే ఇలాగే పోలీసు స్టేషనుకెళ్ళి అంచక్కా రిపోర్టిచ్చేసి వచ్చేస్తాను" అన్నాను.

"ఇప్పుడు మీరంత శ్రమ పడవలసిన అవసరం ఏమీ లేదులెండి. ఓమారలా వీధిలోకి వెళ్ళి మన పైడమ్మ పరిస్థితెలా ఉందో చూసిరండి!" అంది జానకి.

"ఏం? ఇందాక మనింటి కొచ్చినట్టుంది? ఇంతలోనే ఏమొచ్చింది దానికి?!" ఇదిఆశ్చర్యంతో అడగవలసిన ప్రశ్న కాబట్టే అలాగే అడిగేను.

"నీళ్ళు తేవడానికని మన బిందె పట్టుకెళ్ళి, మన వీధి చివర ఉన్న నూతిలోకి దూకేసిందట!" అని నాభార్య చెప్పేసరికి నేను నిర్ఘాంతపోయేను.

ఈ సంఘటనకు నా భార్యే కారకురాలయి ఉంటుందని నేననుమానించేను. "ఏం? ఎందుకీ అఘాయిత్యాని కొడిగట్టిందది? బహుశా దాన్ని నువ్వేదో అనేవుంటావు. లేకపోతే నూతిలోకెందుకు దూకుతుంది? మంచిగా చెప్పి పని చేయించుకోడం నీకసలు తెలుస్తేగా? ప్రతి దానికీ 'గంయ్!' మని కేకలేస్తూ దానిని నానా మాటలూ అంటూ ఉంటే ఎంతకాలమని భరిస్తుంది? దాసీదానికి కూడా కొంత ఆత్మాభిమానం ఉంటుందన్న సంగతి బహుశా నీకు తెలీదనుకుంటాను. నీవల్ల దాని ఆత్మాభిమానం ఈనాడు బాగా దెబ్బతిని ఉంటుంది. ప్రతిరోజూ అనవసరంగా నీచేత చీవాట్లు తినేకన్నా చస్తే నయమనుకొని నూతిలోకి దూకేసుంటుంది!" అని నేననేసరికి నా భార్య ముఖం కోపంతో జేవురించలేదు. ఫకాలున నవ్వేసింది! 'ఓయి తెలివితక్కువవాడా! అది నూతిలోకి దూకడానికి వేరే ఇంకో కారణం ఉంది సుమా!' అన్నట్టుందా నవ్వు.

"ఇది నవ్వడానికి సమయం కాదు" అన్నాను ఉడుకుమోత్తనంతో.

"అవును. ఎంతమాత్రంకాదు!" అంది జానకి నవ్వడం మానేసి.

"ఇంతకీ అది నూతిలోకి దూకి ఎంతసేపయింది?"

"ఏమో? నాకు తెలీదు!"

"ఊఁ! సరే! అయితే ఓ పెద్ద నిచ్చెనా, ఓ పొడుగాటి దృఢమైన తాడూ వేగం పట్రా."

"ఎందుకూ?"

"ఎందుకేమిటి నీమొహం! దాన్ని బయటకు తియ్యొద్దా మరి? దానికి చేపలాగ మొప్పలున్నాయనుకున్నావేమిటి నీట్లో బ్రతకడానికి? అలా నీట్లో వదిలేస్తే చస్తుంది! అందుచేత వేగం పట్రా నిచ్చెనా తాడూను" అని నేననేసరికి జానకి అదేపనిగా పకపకమని నవ్వసాగింది.

నాకు కోపం వచ్చేసింది. "ఏమిటా వెర్రి నవ్వు?" ఇది వెర్రికోపంతో అడిగిన ప్రశ్న.

"అబ్బే! ఏమీలేదు!" అని నవ్వాపుకొని, "ఇప్పుడు మీ హీరోయిజాన్ని ప్రదర్శించవలసిన అవసరం ఏమీ లేదులెండి! ఈ సంఘటనకు కారణం ఆలుమగల కలహం! ఆ మొగుడు కక్కుర్తిగట్టుగాడు దాన్ని ఎందుకో కొట్టేడుట!" అంది జానకి.

"ఆ దరిద్రగొట్టుముండ ఏదో వెధవపని చేసుంటుంది. లేకపోతే పట్టికొట్టినే ఎందుకు కొడతాడు?"

"ఆ దౌర్భాగ్యపు వెధవ మహామంచివాడన్నట్లు మాట్లాడతారేమిటి? ఆ వెధవ పరమ ఛండాలుడట! అలాంటి వెధవను మీరు వెనకేసుకొస్తున్నారూ అంటే అది మీ మొగబుద్ధికో నిదర్శనం!"

"మరి నువ్వు ఆ దరిద్రగొట్టు ముండను వెనకేసు కొస్తున్నావూ అంటే అది నీ బుద్ధికో నిదర్శనమని నేననుకోవచ్చా? సరే! ఈ వాదనకేంగాని అది ఇంతకీ బ్రతికి బయట పడిందా లేదా?"

"అందరూ చూస్తుండగానే 'దూకుతాను, దూకుతాను' అని చెప్పి మరీ దూకిందట! అందుచేత అక్కడున్నవాళ్ళు ఆ వెంటనే దాన్ని బయటకు తీసేశారట!"

"అయితే ఇక చచ్చిందనుకో!" అని నేననేసరికి నా భార్య బుడుంగున ఆశ్చర్యాంబుధిలో మునిగిపోయింది! "ఆత్మహత్య మహా పాపం! అది చట్టరీత్యా ఘోరమైన నేరం! అందుచేత ఇక పోలీసు వాళ్ళు దానితోపాటు దాని ఆత్మీయులనుకూడా చంపుకు తినేస్తారు!" అన్నాను.

"మరేం ఫరవాలేదులెండి. వీళ్ళ డబ్బులేని వాళ్ళు కాబట్టి, వీళ్ళను చంపుకు తినడానికి ప్రయత్నించడం వల్ల ప్రయోజనమేమీ ఉండదనే విశాలమైన దృక్పథంతో ఈ సంగతి తమకు తెలీదన్నట్లుగానే నటించేస్తారు పోలీసువాళ్ళు!" అంది జానకి.

"సరే! ఆ సంగతలా ఉంచు! విశేషం ఏమిటంటే ఈ ప్రపంచంలో ఆత్మహత్యలు చేసుకొని మా ఆడవాళ్ళే ఎక్కువగా చస్తున్నారట! దీనికి కారణం మనో దౌర్బల్యమే నంటావా?" అనడిగేను.

"దీనికి నిజమైన కారణం మీ మొగాళ్ళ తాలూకా దౌర్జన్యం! ఇంతకీ ఈ విషయమై మనమిప్పుడు వాద ప్రతివాదాలు చేస్తూ కాలక్షేపంచేస్తే, ఇహ ఇవాళ నేను వండవలసిన అవసరం మరి ఉండదు. ఇంట్లో చెంబుడు నీళ్ళయినా లేవు. అందుచేత మన పైడమ్మ ఇప్పుడు నీళ్ళు

# అనుబంధం

తేలిగే పరిస్థితిలో ఉందో లేదో తెలుసుకొని రండి. ఈ ఇంటికి వెలబ్లో సున్నం లేకపోడమనేది ఓ పెద్ద అనర్థం. పనిమనిషి ఒక్కరోజు మానేసినా మనకిక గడవదు" అంది జానకి.

"ఔనౌను, గడవదు! నూతికెళ్ళి నీళ్ళు తీసుకు రావడం, అంట్లు గిన్నెలు తోమడం, ఇల్లూ వాకిలీ తుడుచు కోడం—ఇటువంటి పనులు చెయ్యాల మంటే నీకు బోల్డు నామోషీ!" అని అందా మనుకున్నాను. కానీ, ధైర్యం చాలింది కాదు! "నూతికెళ్ళి కావిడతో నీళ్ళు తెచ్చేటందుకు మీకేమీ అభ్యంతరం లేకపోతే, ఇంట్లో పని పాటలన్నీ చేసుకోడానికి నాకేమీ అభ్యంతరం ఉండదు!" అని ఆమె అంటే నేను తెల్లమొహం వెయ్యవలసి ఉంటుంది. అందుచేత మరేమీ అన కుండా వీధిలోనికి బయలుదేరేను: మా పనిమనిషి పరిస్థితెలావుందో తెలుసుకుందామని!

చూసేను దాన్ని.

పనిచేసే పరిస్థితిలో లేదది!

హుషారుగా తిడుతున్నాది భర్తను.

దాని గొంతుకతో శ్రుతికలిపేరు దాని తరఫు బంధువులు.

ఏడుస్తూ లేనివాడు దాని మొగుడు రంగయ్య.

ఒక్కడాయె!

ఎంతకని ఎదిరించగలడు?

అయినా సాహసించేడు!

గొంతుక పగిలేటట్లు తిట్టేడుదాన్ని!

తత్ ఫలితంగా తిన్నాడు తన్నులు దాని అన్నదమ్ములచేత!

వాళ్ళు తనను చంపేస్తారేమోనని రంగయ్య ఎప్పుడైతే భయపడ్డాడో అప్పుడు నోరు మూసు కున్నాడు.

"ఆ భార్యా భర్తలిద్దరూ తరుచు కలహించు కుంటూ ఉంటారు!" ఈ సంగతి చాలామందికి చాలాకాలంనుంచీ తెలుసు.

కలహ కారణాలు అనేకం!

"వాడు తాగుబోతు. జూదగాడు. ముండల మఠాకోరు!" అనేది అసత్యం కాదు.

"అది రంకుముండ! అసలు మొగుడు కంటే రంకుమొగుళ్ళమీద దానికి మోజుమెండు!" అది కూడా అసత్యం కాదు.

తన భర్త దుర్మార్గత్వాన్ని లోకానికి తెలియ జేసేటందుకు తప్పెడు కుళ్ళుబుద్ధితో అదినూతి లోకి దూకిందని, నిజంగా చావాలనే ఉద్దేశ్యంతో అది దూకలేదని, అందుచేత అందరూ చూస్తుం డగా ఎలాగా వెంటనే తీసేస్తారనే ధైర్యంతో అది నూతిలోకి దూకిందని అక్కడ మూగిన చాలామంది అభిప్రాయం.

ఆ ఉభయులలోనూ చాలా దుర్గుణాలున్నా యని, ఆ ఉభయులూ దోషులేనని అక్కడ మూగినవారి సగటు అభిప్రాయం.

"ఇవాళ పనిలోకొస్తావా, రావా?" అనడిగేను దాన్ని.

"ఇయాలికి ఎవురు చేతయినా చేయించు కోండి బాబూ! ఇక ఆడితో తెగతెంపులు సేసేసు కోవాలనుకుంటున్నాను!" అన్నాదది.

నేనింటికి తిరిగొచ్చేస్తుంటే దాని మొగుడు దారిలో కనిపించేడు. వాడు నన్ను చూసి, "సూడండి బాబూ, ఆ రంకులాడి అన్యాయం! దాన్ని ఏంచేసినా పాపంనేదు!" అన్నాడు.

"ఆ గయ్యాళిముండ నొదిలేసి చక్కా మరొక ర్తిని పెళ్ళి చేసుకోకూడదట్రా?" అన్నాను నేను.

"కాద్దీ గాప్పీ బంగారంపెట్టకపోతే నాలాంటి కూలోడిని ఉత్తకొత్తినే ఎవురి పెళ్ళాడుతాది బాబూ?" అని నిస్పృహతో అన్నాడు వాడు.

ఇంకెవరయినా వాడిని పెళ్ళాడడానికి సిద్ధంగా ఉంటే దానిని వదిలేయడానికి వాడు సంసిద్ధుడే నన్నమాట!

ఒకవేళ ఇంకెవడైనా దానిని పెళ్ళాడడానికి సిద్ధంగా ఉంటే వాడిని వదిలేయడానికి అదికూడా సంసిద్ధురాలే కాబోలు!

వ్యవహారం ఇంతవరకూ ముదిరిపోయింది కాబట్టి ఇహ వాళ్ళ మనస్సులు మరి కలియవని అభిప్రాయపడ్డాను.

పరస్పరం ఒకరిపై ఒకరికి మోజు తీరి పోయింది.

వాళ్ళ అనుబంధం బాగా పాటికిపోయి తెగి పోయింది. అందుచేత వాళ్ళను తిరిగి కలిపేటం దుకు ప్రయత్నించడం అవివేకమనుకున్నాను.

"వెధవలు! వాళ్ళు పరమ మూర్ఖులు. వాళ్ళ దాంపత్య జీవితం ఈనాటితో ముగిసిపోయి నట్లే!" అని జానకితో అన్నాను.

"ఆ వెధవలు పట్టి అనాగరికులు. ప్రేమాభి మానాలకు వాళ్ళ హృదయాంలో స్థానం బహు తక్కువ. వాళ్ళు మానవత్వం లేని మనుష్యులు!" అని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచింది జానకి.

ఈ విషయంలో మాత్రం మా అభిప్రా యాలు ఏకీభవించేయి!

ఈ సంఘటన జరిగిన మర్నాడు ఓ విశేషాన్ని గమనించి మేము ఉభయులము నివ్వెరపోయేము.

ఆవేళ రంగయ్య బాగా సారా తాగి పోలీసువారికి పట్టుబడ్డాడు.

ఈ దేశంలోగల లక్షలాది త్రాగుబోతులలో రంగయ్య ఒకడు.

త్రాగడం చట్టరీత్యా నేరమే!

కాని,

'నేరం చేసిన వాళ్ళంతా శిక్షింపబడరు!' కలి యుగ ధర్మాలలో ఇదొకటి!

'శిక్షింపబడిన వాళ్ళంతా నేరస్తులు కారు!' ఇది కలియుగ ధర్మాలలో మరొకటి!

రంగయ్యను పోలీసు స్టేషనుకు లాక్కు పోతూంటే వాడి పెళ్ళాం చాలా సంతోషిస్తుందని మేము ఉభయులం భావించేము.

కాని అది సంతోషించలేదు. బావురుమని ఏడ్చింది.

వాడికి జైలుశిక్ష పడకుండా తప్పించేటందుకు తనకున్న యావదాస్తి అయిన మంగళసూత్రాన్ని అది అమ్మేసిందీ అంటే దానికి భర్తమీద ప్రేమ లేదనీ, అది మానవత్వంలేని మనిషనీ ఎలా అను కోడం!



నిరీక్షణ

చిత్రం — వి. నరేంద్రనాథరెడ్డి (నెల్లూరు)

మానవత్వం, రాక్షసత్వం, పశుత్వం ఇవన్నీ పరిస్థితులను బట్టి మనిషిలో ప్రకోపిస్తూంటా యనే సత్యాన్ని నతోపాటు జానకి కూడా గ్రహిం చింది.

వాళ్ళను దంపతులుగా కలిపిన బంధం మేము భావించినంతగా పాటికి పోయి తెగిపోలేదన్న మాట!

ఆకుండి నారాయణమూర్తి